నేటి దినపత్రిక సూర్య 17వ వసంతంలోకి...
ఎన్టీఆర్ - కృష్ణా
శనివారం 17 ఆగస్టు 2024 పేజీలు 8



## రహదారుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత

7లో

# అన్నా క్యాంటీన్లతో..
# ఆనందం







- ప్రజాప్రభుత్వం హయాంలో క్యాంటీన్ల పునరుద్ధరణ ఎంతో సంతోషాన్నిస్తోంది.
- విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)
- మెనూ ప్రకారం అన్నా క్యాంటీన్లలో అల్పాహారం, మధ్యాహ్న, రాత్రి భోజన ఏర్పాట్లు.
- నిర్వహణపరంగా ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రత్యేక చర్యలు
- జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన
- పేదలకు పట్టెడన్నం పెట్టే బృహత్తర కార్యక్రమమిది
- ఎమ్మెల్యేలు గద్దె రామమోహన్, బొండా ఉమామహేశ్వరరావు, యలమంచిలి సుజనా చౌదరి
- పండగ వాతావరణంలో వేడుకగా అన్నా క్యాంటీన్ల ప్రారంభం

**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, ఆగస్టు 16, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం అన్నా క్యాంటీన్లను తిరిగి ప్రారంభించడంతో పేదల కళ్లల్లో ఆనందం కనిపిస్తోందని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గురువారం ముఖ్యమంత్రి గుడివాడలో అన్నా క్యాంటీన్‌ను ప్రారంభించగా.. శుక్రవారం జిల్లాలో అన్నా క్యాంటీన్ల ప్రారంభోత్సవ కార్యక్రమం పండగ వాతావరణంలో జరిగింది. విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో పటమట కోనేరు బసవయ్య చౌదరి జెడ్పీహెచ్ఎస్, బుడమేరు జంక్షన్, గాంధీనగర్, వన్ టౌన్ గాంధీ పార్కు వద్ద అన్నా క్యాంటీన్లను ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్, జిల్లా కలెక్టర్ డా. జి.సృజన, శాసనసభ్యులు గద్దె రామమోహన్, బొండా ఉమామహేశ్వరరావు, సుజానా చౌదరి, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్.ఎం.ధ్యానచంద్ర, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. రూ. 5కే అల్పాహారాన్ని అందించే కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. టోకెన్ కౌంటర్, డైనింగ్ ఏరియా తదితరాలను ప్రారంభించి లబ్ధిదారులకు స్వయంగా

మిగతా 2లో

## పేదల ఆకలి తీర్చేందుకే..

### అన్నా క్యాంటీన్‌లు పునః ప్రారంభం



**ఎంపీ వల్లభనేని బాలశౌరి, ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్**

**పెడన, మేజర్ న్యూస్ :** పేదల ఆకలి తీర్చేందుకే అన్నా క్యాంటీన్లు ఆనాడు ప్రారంభిస్తే వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు వాటిని పూర్తిగా నిర్వీర్యం చేసిందని ఇప్పుడు మరలా వాటిని రాష్ట్రమంతటా పునః ప్రారంభం

మిగతా 7లో...

## పేదల ఆకలి తీర్చడానికి అన్న క్యాంటీన్లు తోడ్పాటు

**రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఆబ్కారి శాఖ మంత్రి కొల్లు రవీంద్ర**

**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** పేదల ఆకలి తీర్చడానికి అన్న క్యాంటీన్లు ఎంతగానో తోడ్పడుతున్నాయని రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఆబ్కారి శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం నగరంలోని మూడు స్తంభాల సెంటర్ వద్ద పునరుద్ధరించిన అన్న క్యాంటీన్‌ను మంత్రి మచిలీపట్నం పార్లమెంటు సభ్యులు వల్లభనేని బాలశౌరి, మాజీ పార్లమెంటు సభ్యులు కొనకల్ల నారాయణరావులతో కలిసి పునః ప్రారంభించారు. పూజల అనంతరం మంత్రి టెంకాయ కొట్టి రిబ్బన్ కట్ చేసి అన్న క్యాంటీన్లోకి ప్రవేశించి ఎంపీతో కలసి లబ్ధిదారులకు అల్పాహారం వడ్డించారు.

మిగతా 7లో



# అన్నా క్యాంటీన్లతో ఆనందం









(మొదటిపేజీ తరువాయి)

వడ్డించారు. స్వచ్ఛమైన తాగునీరు అందించే ఏర్పాట్లు, చేతులు శుభ్రం చేసుకునేందుకు చేసిన ఏర్పాట్లు, మరుగుదొడ్లు తదితరాలను కూడా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) మాట్లాడుతూ ముఖ్యమంత్రి గురువారం గుడివాడలో అన్నా క్యాంటీన్‌ను ప్రారంభించారని.. శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా మరో 99 క్యాంటీన్లను ప్రారంభించడం జరుగుతోందన్నారు. ఎన్డీయే ప్రభుత్వం పేదల క్షేమం, సంక్షేమానికి కృషిచేస్తోందని.. కేవలం 60 రోజుల్లోనే అన్నా క్యాంటీన్లను ప్రారంభించడం జరిగిందన్నారు. 2014-19లో అన్నా క్యాంటీన్లను విజయవంతంగా నిర్వహించడం జరిగిందని.. ఆ తర్వాత ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ సొంత డబ్బుతో క్యాంటీన్లను నిర్వహించినట్లు ఎంపీ శివనాథ్ తెలిపారు.

## ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు

**కలెక్టర్ డా. జి.సృజన**

కలెక్టర్ డా. జి.సృజన మాట్లాడుతూ ఎన్‌టీఆర్ జిల్లా వ్యాప్తంగా శుక్రవారం 14 అన్నా క్యాంటీన్లను ప్రారంభించడం జరుగుతోందని.. విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో 11 క్యాంటీన్లు ప్రారంభమైనట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం అన్నా క్యాంటీన్లలో ఉదయం టిఫిన్, మధ్యాహ్నం లంచ్, రాత్రి డిన్నర్ అందించేందుకు ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు ఆర్‌వో ప్లాంట్లను ఏర్పాటుచేశామన్నారు. చేతులు శుభ్రం చేసుకునేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశామని.. మరుగుదొడ్లను కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్నా క్యాంటీన్ల నిర్వహణకు చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ సృజన వెల్లడించారు.

## ఆహ్లాదకర, పరిశుభ్రమైన వాతావరణంలో..

**శాసనసభ్యులు గద్దె రామమోహన్**



విజయవాడ తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు గద్దె రామమోహన్ మాట్లాడుతూ పేదల కడుపు నింపే కార్యక్రమం అన్నా క్యాంటీన్లు అని పేర్కొన్నారు. పేదల ఆకలి తీర్చేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో, నిబద్ధతతో కార్యక్రమాన్ని పునరుద్ధరించినట్లు తెలిపారు. పూటకు రూ. 5 అంటే.. నెలకు రూ. 450తోనే పేదల ఆకలిని తీర్చే బృహత్తర కార్యక్రమమని.. మంచి ఆహ్లాదకర, పరిశుభ్రమైన వాతావరణంలో పేదలు భోజనం చేసేందుకు ప్రభుత్వం ఆవకాశం కల్పించిందన్నారు. ముఖ్యమంత్రి ఇచ్చిన మాట ప్రకారం శరవేగంగా అన్నా క్యాంటీన్లను ప్రారంభించారని.. ఆయనకు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు శాసనసభ్యులు రామమోహన్ పేర్కొన్నారు. ఈ రోజు ఇద్దరు చిన్నారులు తమ పుట్టిన రోజును పురస్కరించుకొని రూ. 50 వేలు చొప్పున చెక్‌ల ద్వారా అన్నా క్యాంటీన్లకు విరాళాలు అందించారని.. ఇలాగే ఎంతోమంది దాతలు ముందుకొస్తున్నారని తెలిపారు.

## కలకాలం కొనసాగాలి

**శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు**

విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ కేవలం రూ. 5కే కడుపునిండా భోజనం పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం మళ్లీ అన్నా క్యాంటీన్లను పునరుద్ధరించిందని పేర్కొన్నారు. ప్రజల భాగస్వామ్యంతో కలకాలం ఈ కార్యక్రమం కొనసాగాలని ఈ సందర్భంగా కోరుకుంటున్నట్లు తెలిపారు. ఓ స్ఫూర్తిగా ప్రజలు ఈ మంచి కార్యక్రమంలో భాగస్వాములు కావాలన్నారు. ఆకలితో ఉన్నవారికి పట్టెడన్నం పెట్టడం ద్వారా ఎంతో సంతృప్తి సొంతమవుతుందని శాసనసభ్యులు ఉమామహేశ్వరావు పేర్కొన్నారు.

## బృహత్తర కార్యక్రమంలో ప్రజలు భాగస్వాములు కావాలి

**శాసనసభ్యులు సుజనా చౌదరి**



విజయవాడ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు యల మంచిలి సుజనా చౌదరి మాట్లాడుతూ పేదల ఆకలిని తీర్చే అన్నా క్యాంటీన్ల నిర్వహణ బృహత్తర కార్యక్రమంలో ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. పండగ వాతావరణంలో రాష్ట్ర వ్యాప్తంగా అన్నా క్యాంటీన్ల ప్రారం భోత్సవం జరగడం చాలా ఆనందాన్నిస్తోందని పేర్కొ న్నారు. ఈ కార్యక్రమానికి చాలా మంది విరాళాలు అం దించేందుకు ముందుకొస్తున్నారని.. ఇది ఓ గొప్ప స్ఫూ ర్తికి





తార్కాణమని ఎమ్మెల్యే సుజనా చౌదరి పేర్కొన్నారు.

## అవసరమైన మౌలిక వసతుల కల్పన

**వీఎంసీ కమిషనర్ ధ్యానచంద్ర**

విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్.ఎం. ధ్యానచంద్ర మాట్లాడుతూ విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో శుక్రారం 11 అన్నా క్యాంటీన్లను ప్రారంభించడం జరిగిందని.. ప్రతి క్యాంటీన్‌లోనూ అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పించినట్లు తెలిపారు. ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా క్యాంటీన్ల నిర్వహణకు ప్రత్యేకంగా ఇన్‌ఛార్జ్‌లను నియమించినట్లు

ప్రజాప్రభుత్వం హయాంలో క్యాంటీన్ల పునరుద్ధరణ ఎంతో సంతోషాన్నిస్తోంది.

విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)

మెనూ ప్రకారం అన్నా క్యాంటీన్లలో అల్పాహారం, మధ్యాహ్న, రాత్రి భోజన ఏర్పాట్లు.

నిర్వహణపరంగా ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రత్యేక చర్యలు

జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన

పేదలకు పట్టెడన్నం పెట్టే బృహత్తర కార్యక్రమమిది

శాసనసభ్యులు గద్దె రామమోహన్, బొండా ఉమామహేశ్వరరావు, యలమంచిలి సుజనా చౌదరి

పండగ వాతావరణంలో వేడుకగా అన్నా క్యాంటీన్ల ప్రారంభం







# ఇంటింట భక్తి శ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతాలు




అవనిగడ్డ మేజర్ న్యూస్ :శ్రావణమాసంలో సిరులు ప్రసాదిస్తూ వరాలను ఇచ్చే వరలక్ష్మీ వ్రతాలు హిందూ సాంప్రదాయం ప్రకారం హిందువులు ఇంటింట పెద్ద ఎత్తున నిర్వహించారు. మహిళలు దీర్ఘకాలం సుమంగళిగా ఉండేందుకు ఈ వ్రతాన్ని తప్పక ఆచరిస్తారు. శ్రావణమాసంలో పౌర్ణానికి ముందున వచ్చే శుక్రవారం వరలక్ష్మీ వ్రతాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తారు. తెలుగువారి సాంప్రదాయం ప్రకారం శుక్రవారం వేకువ జామునే మహిళలు తలస్నానం చేసి, ఇళ్ళు వాకిలి శుభ్రంగా చేసుకుని పూజగదిలో కలశాన్ని సిద్ధం చేసుకుని పూజకు వాడే పూజా సామాగ్రితో సిద్ధం అవుతారు. పసుపు, కుంకుమ, గంధం కలిపిన మిశ్రమంతో స్వస్తిక్ చిహ్నంతో కలశంలో బియ్యం లేక నీరు, ఐదు నాణేలు వేసి తరువాత కొబ్బరికాయకు పసుపు రాసి దానిపై ఏర్పాటు చేసుకుంటారు. అనంతరం అమ్మవారిని శుభ్రంగా అలంకరించి పూజలో భాగంగా ఐదు రకాల పండ్లు నైవేద్యంగా సమర్పించి వ్రతం నిర్వహించి కర్పూర హారతులు ఇచ్చి అక్షింతలను తలపై వేసుకుని వరలక్ష్మీ అమ్మవారి ఆశీస్సులను పొందుతారు. సాయంత్రం దగ్గరలో ఉన్న అమ్మవారి ఆలయాలకు వెళ్ళి ప్రత్యేక పూజలు, కుంకుమ అర్చనలు, అర్చనలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాలు అన్ని భక్తులతో కిటకిటలాడాయి.



## ఘనంగా సామూహిక వరలక్ష్మీ వ్రతం

**జగ్గయ్యపేట ఆగస్టు 16 మేజర్ న్యూస్ :** శ్రావణ శుక్రవారం వరలక్ష్మీ వ్రతం పురస్కరించుకొని చిలకల్లు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ గోపయ్య సమేత శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానంలో సురుగుల దుర్గమ్మ ఆధ్వర్యంలో సామూహిక కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు, ముత్తయిదువులు ఈ కుంకుమార్చన కార్యక్రమంలో పాల్గొని అమ్మవారికి కుంకుమార్చన నిర్వహించి అనంతరం తీర్థప్రసాదాలు సేకరించారు.

## అక్రమ పొగాకు వ్యాపారం నుంచి దేశానికి విముక్తి కల్పిస్తామని స్వాతంత్ర్య దినోత్సవం నాడు ప్రతిజ్ఞ

**విజయవాడ మేజర్ న్యూస్ :** ఈ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా, ఫిలిప్ మోరిస్ ఇంటర్నేషనల్ భారతదేశ అనుబంధ సంస్థ, ఐపీఎం ఇండియా, భారతదేశ ఆర్థిక ప్రయోజనాలను కాపాడేందుకు, వినియోగదారులను రక్షించేందుకు అక్రమ పొగాకు వ్యాపార నిరోధానికి తన నిబద్ధతను బలపరుస్తుంది. అక్రమ పొగాకు వ్యాపారం పెరగడంపై ఆందోళన వ్యక్తం చేస్తూ, ఐపీఎం ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ నవనీల్ కర్ మాట్లాడుతూ, "అక్రమ వ్యాపారాన్ని నిర్మూలించేందుకు కార్యాచరణ నైపుణ్యాన్ని పెంపొందించేందుకు, స్థిరమైన భవిష్యత్తును నిర్మించడం అనేది మా ప్రయత్నాలలో అంతర్భాగంగా కొనసాగుతోంది. ప్రపంచవ్యాప్తంగా, అక్రమ వ్యాపారాన్ని నిరోధించేందుకు పీఎంఐ వ్యూహం ఐదు కీలకమైన రంగాలపై దృష్టి సారిస్తుంది. భారతదేశంలో, అక్రమ పొగాకు వ్యాపారం గురించి అవగాహన కల్పించేందుకు, అవగాహన కల్పించేందుకు చట్టాలను జారీ చేసే సంస్థలతో కలిసి పని చేసేందుకు మేము సమానంగా పెట్టుబడి పెట్టాము. ప్రభుత్వాలు, ప్రైవేట్ రంగం, పౌర సమాజం సమగ్ర విధానం ఆధారంగా ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యాలు వాణిజ్యాన్ని ఎదుర్కోవడంలో సహాయపడతాయి" అని పేర్కొన్నారు.



## మున్నేరు డ్యామ్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే తాతయ్య

**వత్సవాయి ఆగస్టు 16 మేజర్ న్యూస్ :** మండలంలో పోలంపల్లి మున్నేరు డ్యామ్‌ని అధికారులు, నాయకులతో కలిసి ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ పరిశీలించారు. ఈ మధ్యకాలంలో వచ్చిన వరదకు గతంలో పోసిన ఇసుక కట్టలు తెగటమే కాక లంక కూడా తెగి ఏటి ప్రవాహం అంతా కిందకి పోతుంది. ఈ విషయాన్ని స్థానిక నాయకులు, రైతులు ఎమ్మెల్యే శ్రీరాం రాజ గోపాల్ (తాతయ్య) దృష్టికి తీసుకురాగా శుక్రవారం పరిశీలించారు.ఈ సందర్భంగా గండిని పూడ్చమని, తెగిపోయిన లంక భాగాన్ని పూడిపించమని రైతులకు సకాలంలో సాగునీరు అందజేయాలని ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అందుకు తగిన నిధులు మంజూరు చేయిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో వత్సవాయి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వడ్లమూడి రాంబాబు, అధికారులు జేఈ, డీఈ, వివిధ హోదాలో ఉన్న నాయకులు, రైతులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టీచర్స్ కోపరేటివ్ సొసైటీ డైరెక్టర్ కి ఘన సన్మానం



**వత్సవాయి ఆగస్టు16 మేజర్ న్యూస్ :** మండలంలో మక్కపేట గ్రామంలో సుగాలిల ఆధ్వర్యంలో జగ్గయ్యపేట వత్సవాయి టీచర్స్ కోఆపరేటివ్ సొసైటీకి జరిగిన ఎన్నికల్లో డైరెక్టర్ గా ఎన్నిక కాబడి సొసైటీ సెక్రటరీగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన భీమవరం ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం అజ్మీర్ శ్రీను ని వారి స్వగృహంలో శుక్రవారం ఘనంగా సన్మానించి అభినందన సభ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సుగాలి ప్రతినిధి అజ్మీర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ మాస్టారు సొసైటీ సేవలు బాగా చేసి సొసైటీ కి మంచి పేరు తీసుకురావాలని ఉపాధ్యాయులకు వీలైనంత తొందరగా రుణాలు మంజూరు చేయడంలో తన వంతు కృషి చేయాలనిఆయన కోరారు. గ్రామ లంబాడి పేద వారిని ఆదుకోవాలని అన్నారు. సిఆర్పి రాంప్రసాద్ మాట్లాడుతూ నియోజవర్గంలో లంబాడీల అభివృద్ధికి మీ వంతు కృషి ఉండాలని ఆయనను కోరారు. శ్రీను, నాగమణి దంపతులను గ్రామ సుగాలి పెద్దలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు భూక్య కృష్ణ దంపతులు, గ్రామ సుగాలి నాయకులు అజ్మీర్ చిన్న వీరభద్రం, సత్యనారాయణ, సిఆర్పిఎఫ్ రమేష్, ఎల్ఐసి కోటయ్య, ధారావతు నాగేశ్వరరావు, అజ్మీర్ నవీన్,కిరణ్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య ) ఆధ్వర్యంలో....

# ఉచిత మెగా వైద్య శిబిరం




**జగ్గయ్యపేట ఆగస్టు 16 మేజర్ న్యూస్ :** పట్టణంలో శ్రీ గింటెల వెంకట జోగయ్య జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల స్థల ఆవరణంలో జగ్గయ్య పేట శాసన సభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య ) ఆధ్వర్యంలో ఆస్టర్ రమేష్ సూపర్ స్పెషాలిటి హాస్పిటల్ విజయవాడ వారి ఉచిత మెగా వైద్య శిబిరం ఈ నెల 18.08.2024 ఆదివారం ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 3.00 గంటల వరకు నిర్వహించడం జరుగుతుంది అని హాస్పిటల్ వారు తెలిపారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో అందుబాటులో ఉండే వైద్య నిపుణుల వివరాలు డాక్టర్ ఎస్.వెంకటేష్ రెడ్డి గుండె వైద్య నిపుణులు, డాక్టర్ ఎన్. చేతన్ ఎముకులకు సంబంధిత వైద్య నిపుణులు, డాక్టర్ టి. కార్తీక్ శ్వాసకోశ వైద్య నిపుణులు, డాక్టర్ జె సతీష్ చంద్ర జనరల్ మెడిసిన్, డాక్టర్ పి. హరిణి నరాల వైద్య నిపుణులు, ఆప్తమలాజీ అకిరా కంటి ఆసుపత్రి రాజమండ్రి అందుబాటులో ఉంటారని తెలిపారు. ఉచిత వైద్య పరీక్షలు ఈసీజీ, జి ఆర్ బి ఎస్, 2డి ఇకో, పి ఎఫ్ టి,మరియు కంటి వైద్య పరీక్షలు చేయబడును.ఈ ఉచిత వైద్య శిబిరమునకు ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్ సెల్.7036666313,7036666153 నెంబర్స్ ను సంప్రదించగలరని వారు తెలిపారు. గమనిక : ఈ ఉచిత వైద్య శిబిరమునకు వచ్చు వారు పాత హాస్పిటల్ రిపోర్ట్స్ ఉంటే తీసుకురాగలరు.

## బలుసుపాడు కాలువలో తూటికాడను తొలగించండి



**జగ్గయ్యపేట ఆగస్టు 16 మేజర్ న్యూస్ :** మండలంలో బలుసుపాడు గ్రామంలో రైతులు పంట పొలాలకు నీరు అందక వారి సమస్యలను శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ దృష్టికి తీసుకురాగా తక్షణమే స్పందించి గ్రామ రైతులు, నాయకులతో కలిసి గ్రామంలో పర్యటించి కాలువను పరిశీలించారు. రైతుల స్వచ్ఛందంగా చందాలు వేసుకొని కాలువ పూడిక తీయించారు కానీ మెయిన్ కెనాల్ నుంచి నీరు రావడం లేదు. మెయిన్ కెనాల్ లో తూటికాడ, రిబ్బన్ నాచు, జున్నుగడ్డి బాగా పెరిగి నీటి ప్రవాహానికి అడ్డుపడుతున్నాయి అని తెలిపారు. నీటి ప్రవాహం తగ్గడం వలన రైతుల పంటలకు సరిపడా నీరు అందకపోవడంతో ఇబ్బంది పడుతున్నారు. ఈ సందర్భంగా కాలువలో జంగిల్, తూటి కాడ, రిబ్బిన్ నాచు, జున్నుగడ్డి తొలగించి సకాలంలో రైతులకు సాగునీరు అందించాలని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్షులు కానూరి కిషోర్, గ్రామ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు

## సాగునీరందించడమే లక్ష్యం



**కోడూరు మేజర్ న్యూస్ :** రైతులకు సమర్థవంతంగా సాగునీరు అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని దానికి తోడు మన అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ ముందుచూపు వల్లే మన అవనిగడ్డ నియోజకవర్గం లోని ప్రతి పంట కాలవ మరమ్మత్తులు జరిపి ప్రతి ఎకరాకు సాగునీరు అందించేందుకు కృషి చేస్తున్నారని కోడూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బండే శ్రీనివాసరావు అన్నారు. ఈరోజు కోడూరు లోని 13వ నెంబర్ పంట కాలువ పూడికతీత పనులను మండల కూటమి నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ముద్దినేని చంద్రరావు, పిల్లి మల్లికార్జున రావు,ఉల్లి శేషగిరి, బప్పు వెంకటేష్, బొడ్డు వెంకన్న, బెల్లంకొండ కురుమ కోటేశ్వరరావు, దావు చిన్నబాబు, ఇరిగేషన్ ఏఈ, లస్కర్లు పాల్గొన్నారు.

## ఉండ్రపూడి మాజీ సర్పంచ్ మృతి



**పామర్రు ఆగస్టు 16 మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పామరు మండలం ఉండ్రపూడి గ్రామ మాజీ సర్పంచ్, రాపర్ల మాజీ ఎంపీటీసీ సభ్యులు, వీరాంజనేయ స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ దాసు గంగాధర రావు(68) శుక్రవారం అకాల మరణం చెందారు. మొదటి నుండి కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా పనిచేసిన ఆయన అనంతర పరిణామాలలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. గత కొంతకాలంగా అనారోగ్యంగా బాధపడుతున్న ఆయన విజయవాడలోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మరణించారు. శనివారం ఆయన స్వగ్రామమైన ఉండ్రపూడిలో అంత్యక్రియలు నిర్వహిస్తారని కుటుంబ సభ్యులు తెలిపారు.



## గాంజాపై ఉక్కు పాదం మోపుతాం

**సీఐ వైవిఎల్ నాయుడు**

**నందిగామ, ఆగస్టు 16, మేజర్ న్యూస్:** అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవు అని,రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రత్యేక చర్యలు,అక్రమ రేషన్ తరలింపు పై కూడా ప్రత్యేక దృష్టి పెట్టి కఠిన చర్యలు తీసుకుంటాం అని సీఐ నాయుడు శుక్రవారం పాత్రికేయల సమావేశంలో మాట్లాడుతూ పట్టణంలో రూరల్ గ్రామాలలో రౌడీయిజం చేసే రౌడీలకు హెచ్చరికలు జారీ చేశారు. ప్రజలకు ఇబ్బందులు గురిచేస్తే కఠిన చర్యలు తీసుకుంటాన న్నారు. మీడియా మిత్రులకు తెలిసిన ఏ సమాచారమైనా నాకు పర్సనల్ గా చెప్పండి ఎక్కడైనా అసాంఘిక కార్యక్రమాలు జరిగినట్లు మీ దృష్టికి వస్తే నాకు తెలియజేయండి నేను వారిపై చర్యలు తీసుకుంటానన్నారు. మీడియా తో ఫ్రెండ్లీగా మా పోలీస్ వ్యవస్థ ఉంటుంది ఏ సమాచారం తెలిసిన ముందుగా పోలీసులు సంప్రదించి వార్త రాయగలరు మీడియా పోలీసులతో కమ్యూనికేషన్ ఎప్పుడు ఫ్రెండ్లీగా ఉండాలన్నారు. కాలేజీలకు స్కూలుకి వెళ్లే విద్యార్థినిలకు ఎవరైనా ఆకతాయిలో ఇబ్బందులకు గురి చేస్తే వెంటనే నాకు సమాచారం తెలపండి వారిపై చర్యలు తీసుకుంటానన్నారు. మహిళలకు ఎటువంటి సమస్యలు ఉన్నా వచ్చి నాకు ఫిర్యాదు చేయవచ్చు ఫిర్యాదు అం దిన వెంటనే చర్యలు తీసుకుంటాను. మీడియా సమావేశంలో ఎస్సై పండు దొర, ఎస్సై దుర్గా మహేశ్వరరావు పాల్గొన్నారు.

## చల్లపల్లికి కేంద్ర ప్రభుత్వ గుర్తింపు గర్వదాయకం



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** చల్లపల్లి కి కేంద్ర ప్రభుత్వ గుర్తింపు గర్వదాయకం అని అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ అన్నారు. సర్పంచ్ కృష్ణ కుమారి నిరంతర కృషి, సేవాతత్పరత, అంకితభావంతోనే చల్లపల్లికి గుర్తింపు వచ్చిందన్నారు. చల్లపల్లి గ్రామ పంచాయి తీ సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, అవనిగడ్డ నియోజకవర్గ ఖ్యాతిని దేశ స్థాయికి తీసుకువెళ్ళడమే గర్వదాయకం అన్నారు. చల్లపల్లి పంచాయితీ కేంద్ర ప్రభుత్వ పురస్కారం సాధించడం వెనుక సర్పంచ్ కృష్ణకుమారి, నిరంతర కృషి, సేవా తత్పరత, అంకితభావం ఉన్నాయన్నారు. నియోజకవ ర్గంలోని సర్పంచ్‌లు ఆమెను ఆదర్శంగా తీసుకుని తమ గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా రూపొందించుకోవాలన్నారు.కృష్ణకుమారికి హృదయపూర్వక అభినందనలు తెలియచేశారు.

## చిలకలపూడి సిఐ గా ఎస్.కె అబ్దుల్ నబీ



**మచిలీపట్నం, మేజర్ న్యూస్ :** చిలకలపూడి సిఐగా నూతనంగా బాధ్య తలు స్వీకరించిన ఎస్.కె అబ్దుల్ నబీని తెలుగు దేశం పార్టీ తెలుగు రైతు కృష్ణా జిల్లా అధ్యక్షుడు, మచిలీపట్నం మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్, గోపు సత్యనారాయణ, తెలుగుదేశం పార్టీ కృష్ణా జిల్లా ప్రచార కార్యదర్శి, మచిలీపట్నం నగర కార్పొరేషన్ 45వ డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, పి. వి. ఫణి కుమార్, టిడిపి నాయకుడు, దివి మహేష్, మచిలీపట్నం నగర కార్పొరేషన్ 45 డివిజన్ సచివాలయ మహిళా పిఎస్, ఏనుగుల మాధవి లు చిలకలపూడి పోలీస్ స్టేషన్లో సీఐ ఎస్.కె అబ్దుల్ నబీని శుక్రవారం మర్యాద పూర్వకంగా కలుసుకుని గులాబీ మొక్క అందజేశారు. ఈ సందర్భంగా చిలకలపూడి పోలీస్ స్టేషన్ సీఐ ఎస్.కె అబ్దుల్ నబీ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు సహకరించాలని కోరారు.

## భక్తిశ్రద్ధలతో మహిళల వరలక్ష్మి వ్రతాలు



**పామర్రు ఆగస్టు 16 మేజర్ న్యూస్ :** శ్రావణమాసం రెండవ శుక్రవారం వరలక్ష్మీ వ్రతం సందర్భంగా మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో లక్ష్మీదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.మహిళలు ఉద యం తమ తమ ఇండ్లలో లక్ష్మీదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యాలను సమర్పించారు. సాయంత్రం ఆయా గ్రామాల్లోని దేవాలయాలకు మహిళలు పెద్ద సంఖ్యలో విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# ఘనంగా గౌతు లచ్చన్న జన్మదిన వేడుకలు



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** స్వాతంత్ర్య సమరయోధుడు గౌతు లచ్చన్న సాహసం, కార్యదక్షత ఆదర్శనీయం అని అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ తనయుడు, అవనిగడ్డ నియోజకవర్గ జనసేన నాయకులు, గ్రామీ ణ యువజన వికాస సమితి అధ్యక్షులు మండలి వెంకట్రామ్ అన్నారు. గాం ధీక్షేత్రంలో గ్రామీణ యువజన వికాస సమితి ఆధ్వర్యంలో శుక్రవారం సర్ధార్ గౌతు లచ్చన్న 105వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వెంక ట్రామ్ గౌతు లచ్చన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించి మాట్లాడారు. విద్యార్థి దశలోనే మహ్మాత్మాగాంధీ పిలుపు అందుకుని 21 వ ఏట స్వాతంత్ర్య పోరాటంలో పాల్గోన్న గౌతు లచ్చన్న 1930లో ఉప్పు సత్యాగ్రహంలో భాగస్వామ్యులై జైలు శిక్షను సైతం అనుభవిం చారన్నారు. అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాడిన లచ్చన్న నిర్వహించిన హరిజన రక్షణ యాత్రలు ప్రజలను ప్రభావితం చేశాయన్నారు. రాత్రి సమయాల్లో బడుగు, బలహీన వర్గాల కోసం పాఠశాలలు నిర్వహించి ఆయా వర్గాల విద్యాభివృద్ధికి కృషి చేశారన్నారు. ఎంతో మం ది హరిజన విద్యార్థులకు చదువుకోసం ఆర్థిక సహాయం కూడా అందించారని, స్వాతంత్ర్యం కోసం అనేక ఉద్యమాల్లో భాగస్వామ్యులైన గౌ తు లచ్చన్న స్వతంత్ర భారతదేశంలో అనేక పదవులు అధిరోహించి దేశానికి సేవ చేశారన్నారు. ఆచార్య ఎన్‌జి రంగా శి ష్యునిగా రైతాంగ ఉద్యమాలు, భూ పోరాటాలు చేసిన మహోన్నత వ్యక్తి గౌతు లచ్చన్న అన్నారు. ఈ సందర్భంగా మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్ర మంలో టిడిపి జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, కోడూరు మండల టిడిపి అధ్యక్షులు బండె శ్రీనివాసరావు, జనసేన, టిడిపి, బిజెపి నాయకులు మండలి రాంమోహన్‌రావు, బచ్చు రఘునాథ్, అన్నపరెడ్డి రామ దాసు, ఏడుకొండలు, లుక్కా పిచ్చయ్య,మాజీ ఎం.పి.పి దిడ్ల ప్రసాద్ శోభిల ఏడుకొండలు, దాసినేని శ్రీనివాస్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఘనంగా వాజ్పాయ్ వర్ధంతి



**నందిగామ, ఆగస్టు 16, మేజర్ న్యూస్:** పట్టణంలోని రైతు పేట సెంటర్‌లో భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు భారతరత్న ప్రపంచం మెచ్చిన యుగపురుషుడు అటల్ బిహారీ వాజ్పాయ్ వర్ధంతి భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు కొత్త సాంబశివరావు మాజీ అసెంబ్లీ కన్వీనర్ గౌనెల సత్యనారాయణ మాజీ కౌన్సిల్ సభ్యులు కటుకూరి సుందర్రావు మహిళా సీనియర్ నాయకురాలు మేకల రోజా, మహిళా నాయకురాలు జయశ్రీ మహిళా నాయకురాలు రమాదేవి, పట్టణ నాయకులు పరసా వెంకటేశ్వరావు అన్నవరపు వెంకటరమణ కామా శాంత కుమార్ నవ్వులూరి నరేష్ మూర్తి సీనియర్ నాయకులు అనుముల నరేంద్ర సీనియర్ నాయకులు మహంకాళి రామకోటేశ్వరరావు పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో వాజ్పాయ్ వర్ధంతి



**నందిగామ, ఆగస్టు 16, మేజర్ న్యూస్:** భారతరత్న భారత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్పేయి వర్ధంతి కార్యక్రమం ఈరోజు నందిగామ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో అసెంబ్లీ కో కన్వీనర్ చిరుమామిళ్ల శ్రీనివాస రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు వాజ్పేయి ఘనత గురించి గుర్తు చేసుకున్నారు ప్రోక్రాన్ అనుపరీక్షలు ద్వారా ప్రపంచానికి భారత యొక్క శక్తిని చూపించి భారతి యొక్క గొప్పత నాన్ని చాటి చెప్పిన భారతరత్న వాజ్పేయి ప్రపంచంలోనే అత్యంత గొప్ప నా యకుడని ఈ సందర్భంగా బిజెపి నాయకులు గంగోలు శ్యాము కుమార్తె గంగోలు జయశ్రీ వాజ్పేయి మీద అభిమానంతో తాని పార్టీలో పని చేయ డానికి నిశ్చయించుకున్నాని తెలిపారు ఈ సందర్భంగా అసెంబ్లీ కన్వీనర్ తొర్లికొండ సీతారామయ్య కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి కేదార్నాథ్ శర్మ నందిగామ రూరల్ అధ్యక్షుడు గంటా వెంకట్రావు విశ్వకర్మ యోజన కన్వీనర్ మునగంటి కామేశ్వరరావు సీనియర్ నాయకులు కాటేపల్లి నాగేశ్వరావు ముక్కుపాటి నరసింహారావు, మురుమూరి శివ బుర్ర వెంకటరావు ఓబీసీ మోర్చా లక్ష్మణ్ తులసీ కృష్ణ రమణ ప్రసాదు అశోకు వీసం రాఘవ గోపీచంద్,మహిళా మోర్చా నాయకురాలు రజియా బేగం తదితరులు పాల్గొన్నారు.

## కోడూరులో వాజ్పేయి వర్ధంతి



**కోడూరు మేజర్ న్యూస్ :** మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్పేయి వర్ధంతిని కోడూరు మండల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. స్థానిక భాజపా జెండా దిమ్మ వద్ద వాజ్పేయి చిత్రపటానికి భారతీయ జనతా పార్టీ నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అటల్ బిహారీ వాజ్పేయి ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో జాతీయ రహదారుల విస్తరణ, నదుల అనుసంధానం, రక్షణ రంగంలో నూతన నిర్ణయాలు చేపట్టి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించారన్నారు. ఈ కార్యక్రమంలో మండల భాజపాధ్య క్షులు వడుగు నాగబాబు, జిల్లా కార్యదర్శి దొండపాటి శ్రీనివాస్ రావు, ఓబిసి మోర్చా కృష్ణాజిల్లా కార్యదర్శి కొండవీటి రామకృష్ణ కిసాన్ విద్యుత్ జిల్లా కన్వీనర్ బండే ఆంజనేయులు, విశ్వనాథ పల్లి వేణు, దేవరకొండ సుబ్బారావు, యువమోర్చా మండల అధ్యక్షులు వడుగు పున్నారావు శీలం శెట్టి కాకాని, కన్నా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సర్ధార్ గౌతులచ్చన్నకు ఘన నివాళులు



**పెడన, మేజర్ న్యూస్ :** స్వాతంత్ర్య పోరాట యోధులు డాక్టర్ సర్ధార్ గౌతు లచ్చన్న జయంతి సందర్భంగా సర్ధా ర్ గౌతు లచ్చన్న ఆశయ సాధన కమిటీ సభ్యులు బెజవాడ నాగరాజు అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ సర్ధార్ గౌతలచ్చన్న చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించటం జరిగిందని మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలసౌరి నియోజకవర్గం శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ అన్నారు ఈ మేరకు మహాత్మా గాంధీ షాపింగ్ కాంప్లెక్స్ వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్ర మానికి మాజీ పార్లమెంట్ సభ్యులు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొనకళ్ళ నారాయణరావు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. అనంతరం రచన జీవిత చరిత్ర గురించి కొన్ని ఆడారు. ఆయన ప్రజలకు చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు బండి రామకృష్ణ, పంచకర్ల సురేష్, సెలపాటి వీర ప్రసాద్, జడ్పిటిసి సభ్యులు అర్జ నగేష్, సిపిఐ నాయకులు కట్ట హేమ సుందర మూర్తి, సిపిఎం నాయకులు పంచల నరసింహ రావు, బిజెపి నాయకులు గుప్తా, వైసిపి నాయకులు రమేష్, టిడిపి నాయకులు యక్కల శ్యామలయ్య, నియోజవర్గ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షు లు బొర్ర కాశీ, జనసేన నాయకులు వరదు రామకృష్ణ, షేక్ మతిన్, వాహబ్ ఖాన్, హమీదుల్లా, జంపాన శ్రీను, మరీదు వీరబాబు బొలెం శివనాగ మల్లేశ్వర రావు, మురల ప్రసాద్, మోదుగముడి వీరబాబు, పరస సుధీర్, కృష్ణకుమార్, అనిల్, లచ్చన్న అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

పోలీసు సిబ్బంది కుటుంబ సభ్యుల కొరకు ఏర్పాటు చేసిన

# మెడికల్ హెల్త్ క్యాంపు



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** శుక్రవారం జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు పోలీసు కళ్యాణ మండపంలో సిబ్బంది యొక్క ఆరోగ్యం, సంక్షేమం కొరకు ఉచిత మెడికల్ హెల్త్ క్యాంపును ఏర్పాటుచేసి ప్రారంభించారు. ఈ మెడికల్ హెల్త్ క్యాంప్‌లో రమేష్ హాస్పటల్, అమరావతి ఐ హాస్పిటల్, దువైతా డెంటల్ హాస్పిటల్, హెచ్ సి జి క్యాన్సర్ హాస్పిటల్ కు చెందిన ప్రముఖ వైద్య నిపుణులు పాల్గొన్నారు. ఈ హెల్త్ క్యాంప్‌లో ఈసిజి, 2డి ఎకో, సుగర్ టెస్ట్, కంటి చికిత్స, క్యాన్సర్, రక్త, పరీక్షలు సిబ్బంది, వారి కుటుంబ సభ్యులకు అందుబాటులోనికి తీసుకురావడం జరిగింది. ఈ మెడికల్ హెల్త్ క్యాంప్‌లో 250 మంది పోలీసు సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఎస్పీ స్వయంగా మెడికల్ క్యాంప్‌లో ఏర్పాటు చేసిన వైద్య పరీక్షలకు సంబంధించిన కౌంటర్స్ ను పరిశీలించి స్వయంగా రక్త పరీక్షలు, బిపి చెక్ చేయించుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మెడికల్ హెల్త్ క్యాంప్ యొక్క ముఖ్య ఉద్దేశం సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు అందరూ ఆరోగ్యంగా ఉండాలని అప్పుడే వారు తమ విధులను నిర్వర్తించగలరని, నేను నా కుటుంబ సభ్యులకు ఏదైనా అనారోగ్య సమస్య వస్తే ఏ విధంగా స్పందిస్తానో ఈ జిల్లాలో పనిచేసే పోలీస్ సిబ్బంది అందరికీ కూడా ఆ విధంగానే స్పందిస్తానని, 40 సంవత్సరాలకు పైబడిన వారు ఎక్కువగా కార్డియాక్ అరెస్ట్ కు గురి అవుతున్నారని, పోలీసు సిబ్బంది అందరూ ప్రతి రోజు కొంత సమయం వాకింగ్, జాగింగ్ లేదా రన్నింగ్ కు కేటాయించాలని, అంతేకాకుండా డ్యూటీ ముగించుకుని ఖాళీ సమయంలో జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఉన్న ఆధునిక జిమ్, షటిల్ కోర్టులు, టెన్నిస్ కోర్ట్, వాకింగ్ ట్రాక్‌లను ఉపయోగించుకోవాలని కోరారు. తాను కూడా పోలీస్ గ్రౌండ్‌లో వాకింగ్ చేస్తున్నానని, టెన్నిస్ కూడా ఆడతానని, నాతో కలిసి ఎవరైనా ఆడాలనుకుంటే వచ్చి ఆడవచ్చని తెలిపారు. పోలీస్ సిబ్బంది అందరికీ వైద్య పరీక్షలు నిర్వహించడానికి స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన ప్రముఖ వైద్య నిపుణులను ఎస్పీ అభినందించారు. ఈ మెడికల్ హెల్త్ క్యాంప్ కు రమేష్ హాస్పటల్ నుండి డాక్టర్ సాయినాథ్ డాక్టర్ ఎన్ చేతన్ (కార్డియాలజీ), డాక్టర్ ఎన్ ప్రశాంత్ (న్యూరాలజీ), కరుణ(ఈసీజీ), సందీప్ (2డీ ఇకో), అమరావతి ఐ హాస్పిటల్ నుండి బి. భువనేష్ (ఆప్టోమీటరిస్ట్), దువైతా డెంటల్ హాస్పిటల్ నుండి డాక్టర్ ప్రియాంక (బీడీఎస్), హెచ్ సి జి క్యాన్సర్ హాస్పిటల్ నుండి డాక్టర్ వినోద్ (ఒంకాలజీ), పోలీస్ హాస్పిటల్ డాక్టర్ వంశీకృష్ణ (జనరల్ మెడిసిన్), సిబ్బంది పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 27న స్వచ్ఛంద రక్తదాన శిబిరం



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** స్వర్గీయ దివిసీమ గాంధీ, మాజీ మంత్రి మండలి వెంకట కృష్ణారావు వర్ధంతి సందర్భంగా రక్తదానం చేయండి.. ప్రాణ దాతలు కండి అనే నినాదంతో సెప్టెంబర్ 27న రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు ఇండియన్ రెడ్ క్రాస్ సోసైటీ మోపిదేవి సబ్ బ్రాంచ్ చైర్మన్ యర్రంశెట్టి సుబ్బారావు శుక్రవారం విలేకరులకు తెలిపారు. సైన్స్ సృష్టించలేని రక్తాన్ని మనం దానం చేస్తే మనం ఆరోగ్యంగా ఉండటంతో పాటు ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారి ప్రాణాలను కాపాడగలం అని దివిసీమ గాంధీ, ఆర్తజన బంధువు, ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి మండలి వెంకట కృష్ణారావు వర్ధంతి సందర్భంగా సెప్టెంబర్ 27 వ తేదిన మోపిదేవిలో స్వచ్ఛం ద రక్తదాన శిబిరం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. గ్రామీణ యువజన వికాస సమితి అవనిగడ్డ ఇండియన్ రెడ్ క్రాస్ సోసైటీ మోపిదేవి సబ్ బ్రాంచ్ సం యుక్త ఆద్వర్యంలో జరిగే ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ విశిష్ఠ అతిధిగా ఇండియన్ రెడ్ క్రాస్ సోసైటీ కృష్ణాజిల్లా చైర్మన్ డాక్టర్ టి ఎస్ ఎస్ బాలాజీ ఆత్మీయ అతిధులుగా గ్రామీణ యువజన వికాస సమితి అధ్యక్షులు మండలి వెంకట్రామ్ ఇండియన్ రెడ్ క్రాస్ సోసైటీ జిల్లా మేనేజర్ బవిరి శంకరనాథ్, జిల్లా ట్రెజరర్ కొండపల్లి రామ్ బాలాజీ విచ్చేయనున్నట్లు సుబ్బారావు తెలిపారు. ఈ శిబిరంలో మండలి అభిమానులు, జనసేన, టిడిపి, బిజెపి నాయకులు, కార్యకర్తలు, మోగా అభిమానులు, యువకులు, విద్యార్ధులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని సుబ్బారావు విజ్ఞప్తి చేశారు.

## సర్దార్ గౌతు లచ్చన్నకు మంత్రి కొల్లు రవీంద్ర ఘన నివాళి



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** సాహసానికి కార్యదక్షతకు నాయకత్వానికి నిలువెత్తు నిదర్శనం సర్దార్ గౌతు లచ్చన్న అని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. సర్దార్ గౌతు లచ్చన్న జయంతి సందర్భంగా ఎంపీ వల్లభనేని బాలశౌరి, తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు కొనకళ్ల నారాయణతో కలిసి లచ్చన్న విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ చదువుకునే రోజుల్లోనే గాంధీజీ పిలుపునకు ఆకర్షితుడై స్వాతంత్ర్యోద్యమంలోకి దూకారు అన్నారు. ఉప్పు సత్యాగ్రహానికి ప్రభావితుడై బారువ సమీపంలో ఉప్పు తయారుచేసి ఆ డబ్బుతో ఉద్యమాన్ని నడిపించారు అని విదేశీ వస్తు బహిష్కరణోద్యంలో పాల్గొని అందరూ చూస్తుండగానే వేసుకున్న దుస్తులు నడిరోడ్డుపై విడిచి కాల్చి బుగ్గిచేశారు. జమిందారీ వర్గాలకు వ్యతిరేక పోరాటం నడిపించారు. స్వాతంత్ర్యోద్యమం ఊపిరిగా నడిచిన నాయకుడిగా నిలిచారన్నారు.

## ఘనంగా విజయ భాస్కర్ రెడ్డి 104వ జయంతి



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** శుక్రవారం స్థానిక ఈడేపల్లి కృష్ణాజిల్లా బి.సి సంక్షేమ సంఘ కార్యాలయంలో ఆ సంఘ నాయకులు ఆంధ్ర రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి తారసాని(కోట్ల) విజయ భాస్కర్ రెడ్డి 104వ జయంతిని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు శేకుబోయిన సుబ్రమణ్యం మాట్లాడుతూ బి. సి. లకు జడ్పి.టి.సి, ఎం.పి.టి.సి ఎన్నికల్లో రిజర్వేషన్ ను ఒప్పందానుసారం 1986వ సంవత్సరంలో అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీ. రామారావు 20 శాతం ఇవ్వడం జరిగిందన్నారు. తదనతరం కోట్ల విజయభాస్కర్ రెడ్డి సర్పంచ్ లను ఏర్పాటు చేయడమే కాకుండా వారితో కలిపి జడ్పి.టి.సి, ఎం.పీ.టీ.సీ రిజర్వేషన్‌ను ఆర్. కృష్ణయ్య పోరాట ఫలితంగా 34 శాతానికి పెంచారని గుర్తు చేశారు. విజయ భాస్కర్ రెడ్డి 14 శాతం రిజర్వేషన్ పెంచడం వలన రాజకీయంగా బీ.సీలకు లబ్ధి చేకూరిందన్నారు. కాబట్టి బీ.సీలు కోట్ల విజయభాస్కర్ రెడ్డిని స్మరించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతో ఉందని సుబ్రమణ్యం అన్నారు. అలాగే చదువుకునే వయసులో జరుగుబాటులేక విద్యను అభ్యసించాల్సిన పిల్లలు చిన్నతనంలోనే పనులకు వెళ్లడం జరుగుతొందని, మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రవేశపెట్టిన ఘనత కోట్ల విజయ భాస్కర్ రెడ్డి దేనని సుబ్రమణ్యం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బెల్లంకొండ రవి, బబ్బు, అమీన్, చేబోయిన రాము, ఎం. పవన్ తదితర బీ.సీ నాయకులు పాల్గొన్నారు.

## బాలికల వసతి గృహానికి బియ్యం వితరణ



**మచిలీపట్నం, మేజర్ న్యూస్ :** మైత్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక భాస్కరపురం లోని ఎవిలిన్ గర్ల్స్ హోంకు సుమారు 10 వేల రూపాయల విలువ గల బియ్యం వితరణ చేశారు. హాస్టల్ లో సుమారు 70 మందికి పైగా బాలికలు ఆశ్రయం పొందుతున్న కారణంగా వారి భోజన అవసరాల నిమిత్తం భారీగా ఖర్చులు పెరగడంతో బియ్యం, నిత్యావసర సరుకుల అవసరం ఉందని తెలుసుకున్న మైత్రీ సభ్యురాలు వక్కంటి రమాదేవి, వారి మిత్ర బృందం వెంటనే స్పందించి సేకరించిన విరాళాల ద్వారా బియ్యం కొనుగోలు చేసి హాస్టల్ బాలికలకు అందజేశారు. ఈ సందర్భంగా హాస్టల్ యాజమాన్యం, హాస్టల్ బాలికలు వక్కంటి రమాదేవి కి మైత్రీ ఫౌండేషన్ కు కృతజ్ఞతలు తెలిపారు.

పోలీస్ వెల్ఫేర్ డేలో..

## ఫిర్యాదులను స్వయంగా స్వీకరించిన సీపీ



**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర డి.జి.పి. సి.హెచ్.ద్వారకా తిరుమల రావు ఉత్తర్వుల మేరకు పోలీస్ సిబ్బంది సంక్షేమం దృష్ట్యా ప్రతి శుక్రవారం పోలీస్ కమిషనర్ వారి కార్యాలయంలో పోలీస్ వెల్ఫేర్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కమిషనర్ వారి కార్యాలయంలో "పోలీస్ వెల్ఫేర్ డే" కార్యక్రమాన్ని పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు నిర్వహించారు. ఈ పోలీస్ వెల్ఫేర్ డేలో పోలీస్ సిబ్బంది నుండి బదిలీలు, సర్వీసుకు సంబంధించిన వివిధ సమస్యల పై వచ్చిన 21 ఫిర్యాదులు గురించి వారితో కమిషనర్ స్వయంగా మాట్లాడి వాటిని సత్వరం పరిష్కరించాల్సిందిగా సంబంధిత సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు. ఈ సందర్భంగా శుక్రవారం నిర్వహించే పోలీస్ వెల్ఫేర్ డే కార్యక్రమాన్ని సిబ్బంది స్వయంగా తమ సమస్యలను విన్నవించిన వెంటనే వాటిపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, కావున పోలీస్ సంక్షేమం దృష్ట్యా నిర్వహించే ఈ పోలీస్ వెల్ఫేర్ డే కార్యక్రమాన్ని అవసరం ఉన్న పోలీస్ సిబ్బంది ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని నగర పోలీస్ కమిషనర్ తెలియజేశారు.

## అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తే సహించేది లేదు




**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** సర్కిల్ పరిధిలో ఎవరు, ఎలాంటి అసాంఘీక కార్యక్రమాలు నిర్వహించినా సహించేది లేదని నూతనంగా బాధ్యతలు చేపట్టిన సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జి యువ కుమార్ అన్నారు. బదిలీలలో భాగంగా అవనిగడ్డ సిఐగా గురువారం బాధ్యతలు చేపట్టిన యువకుమార్ శుక్రవారం తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. అవనిగడ్డ, నాగాయలంక, కోడూరు మండలాల పరిధిలో అక్రమ మట్టి, ఇసుక, బుసుక త్రవ్వకాలు జరిపినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. వీటితో పాటు ముఖ్యంగా అక్రమంగా మద్యం షాపుల నుండి లిక్కర్ సరఫరా చేసిన, మద్యంను అమ్మిన చర్యలు తప్పవని ప్రత్యేకించి గంజాయి మీద ఉక్కుపాదం మోపనున్నట్లు ఆయన చెప్పారు. యువత జీవితాలను నాశనం చేస్తున్న గంజాయి బాధితులపై త్వరలో ప్రత్యేక చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు.

## రహదారి మలుపులలో కుంభాకార దర్పణాల ఏర్పాటు



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** రోడ్డు ప్రమాధాల నివారణకు ప్రమాదకర మలుపులలో కుంభాకార దర్పణాలు ఏర్పాటు చేస్తున్నట్లు అవనిగడ్డ ఎస్ఐ కె శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం ఆయన జిల్లా పరిషత్ హై స్కూల్ మలుపులో అవనిగడ్డ పోలీస్ శాఖ ఆద్వర్యంలో మండల పరిధిలోని పులిగడ్డ చేపల మార్కెట్ సెంటర్ వద్ద కుంభాకార దర్పణం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ కుంభాకార దర్పణాలతో ప్రమాదకర మలుపులలో వాహనదారులకు ఎదురుగా వచ్చే వాహనం 50 మీటర్ల ముందే కనిపిస్తుందన్నారు. తద్వారా ప్రమాధాల నివారణ సాధ్యం అవుతుందని ఎస్ఐ చెప్పారు.

## వైభవంగా సామూహిక సత్యదేవుని వ్రతాలు



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** లక్ష్మీనారాయణ స్వామి వారి ఆలయంలో సామూహిక సత్యదేవుని వ్రతాలను వైభవంగా నిర్వహించారు. శుక్రవారం శ్రావణ శుద్ధ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆస్థాన మండపంలో సామూహిక సత్యనారాయణ స్వా వ్రతాలను అర్చకస్వామి కాశీభట్ల రాజ శేఖర శర్మ అధ్యక్షతన వ్రతాలు నిర్వహించగా పదుల సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త పోతరాజు భాస్కరరావు – అన్నపూర్ణ దంపతులు వ్రతాల్లో పాల్గోన్న వారికి ఉచితంగా పూజా సామాగ్రి అందచేశారు. వ్రత ప్రాముఖ్యతను కథ రూపంలో వివరించగా అర్చక స్వాములు మంత్రపుష్పంతో పాటు తీర్ధప్రసాదాలను వితరణ చేశారు. ఆలయ కార్యనిర్వాహాణాధికారి వై శ్రీనివాసరావు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## మండలంలో కరెంట్ నిలుపుదల



**వత్సవాయి ఆగష్టు 16 మేజర్ న్యూస్ :** మండల పరిధిలో 33/11 కేవీ లింగాల సబ్ స్టేషన్ లో సాంకేతిక మరమ్మత్తులు కారణంగా ది.17.08.2024న ఉదయం 9.00 నుండి మధ్యాహ్నం 12.00 వరకు వత్సవాయి మండలంలో కరెంట్ సరఫరాకు అంతరాయం ఏర్పడనుంది. 33/11 కేవీ కంభంపాడు, మంగోల్లు సబ్ స్టేషన్లలో కూడా విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగును. విద్యుత్ వినియోగదారులు సహకరించగలరు అని డిప్యూ టీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జె.శ్రీనివాసరావు మండల ప్రజలను కోరుతున్నారు.

## గౌడపేట ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో అమ్మవారి ప్రభ



**గన్నవరం, ఆగస్టు 16, మేజర్ న్యూస్ :** కృష్ణాజిల్లా గన్నవరం నియోజకవర్గం పాత గన్నవరం లోని శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ ఆలయంలో శ్రావణ మాస ఉత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. గన్నవరం గౌడ పేట ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో అమ్మవారి ప్రభ మహోత్సవం నిర్వహించారు. తొలుత డీజే లు, తీన్మార్ డబ్బులు, కోలాట బృందాలతో అమ్మవారి ఆలయ ప్రాంగణం పండుగ శోభ సంతరించుకుంది. భక్తులు ఆలయ ప్రాంగణంలోని అమ్మవారికి పూజలు నిర్వహించి పొంగళ్ళు సమ ర్పించారు. ఉత్సవాలలో భాగంగా భక్తులు పలు ప్రాంతాల్లో గ్రామోత్సవం కోసం ఏర్పాటు చేసిన ఉత్సవ ప్రభలను ఎమ్మెల్యే వెంకట్రావు సందర్శించి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గౌడ పేట ఫ్రంట్ సర్కిల్ యువత, ఆలయ కమిటీ పెద్దలు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## చిరంజీవి తెలుగు యువత అధికార ప్రతినిధిగా పూజారి రాజేష్



**నందిగామ, ఆగస్టు 16, మేజర్ న్యూస్:** ఉమ్మడి కృష్ణా జిల్లా చిరంజీవి యువత అధికార ప్రతినిధి (స్పోక్స్ పర్సన్)గా జన సేన నందిగామ నియోజకవర్గ నాయకుడు పూజారి రాజేష్ నియామకాన్ని రాష్ట్ర చిరంజీవి యువత ఖరారు చేస్తూ నియామక పత్రాన్ని ప్రెస్ నోట్ ద్వారా విడుదల చేశారు. నందిగామ నియోజకవర్గం చిరంజీవి యువత అధ్యక్షునిగా పోలిశెట్టి వరుణ్, నందిగామ పట్టణ అధ్యక్షునిగా షేక్ మొహమ్మద్‌ను నియమిస్తూ ప్రకటన చేసింది.ఈ సందర్భం గా జిల్లా కమిటీలో స్థానం కల్పించిన రాష్ట్ర చిరంజీవి యువత కార్య వర్గా నికి పూజారి రాజేష్ ధన్యవాదాలు తెలియజే శారు. ఎప్పటిలానే ఈ సంవ త్సరం కూడా ఆగష్టు 22 న పద్మ విభూషణ్ చిరంజీవి జన్మదిన వేడుకలను పురస్కరించుకుని వారోత్సవాలు గా వివిధ సమాజ హిత కార్యక్రమాలు నందిగామ నియోజకవర్గంలో జరుపనున్నట్లు తెలిపారు..

## శ్రావణ శుక్రవారం సందర్భంగా ప్రత్యేక పూజలు



నందిగామ, ఆగస్టు 16, మేజర్ న్యూస్: మండలంలో ఘనంగా నిర్వహిస్తున్నారు, రెండో శుక్రవారం పల్లగిరి గట్టుపై గల త్రిశక్తి పీఠంలో కనకదుర్గ కనకమహాలక్ష్మి జ్ఞాన సరస్వతి అమ్మవార్లకు ప్రత్యేక అలంకరణ విశేష అర్చనలు పూజలు జరిగాయి, నందిగామ పట్నం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు వరలక్ష్మి దేవిగా భక్తులకు దర్శనమిచ్చింది, రెండో శుక్రవారం ఆలయంలో వేద పండితులు మణికంఠ పాండే, శుభం శర్మల ఆధ్వర్యంలో శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి అమ్మవారికి విశేష అర్చనలు శ్రీ చక్ర నవవర్ణార్చన, సామూహిక కుంకుమ పూజలు జరిగాయి. శ్రీ మరిడి మహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో అమ్మవారికి విశేష పూజలు జరిగాయి, ఆలయాల వద్ద మహిళలు పెద్ద సంఖ్యలో బారులు తీరి అమ్మవారిని దర్శించుకున్నారు, ఆలయాల వద్ద మహిళలకు పసుపు కుంకుమ పూలు గాజులు పంపిణీ చేశారు.



# తిరుపతమ్మ తల్లి చల్లని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలి

### గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు



**గన్నవరం, ఆగస్టు 16, మేజర్ న్యూస్ :** తిరుపతమ్మ తల్లి చల్లని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు కోరారు. కృష్ణాజిల్లా గన్నవరం నియోజకవర్గం పాత గన్నవరంలోని శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ ఆలయంలో శ్రావణ మాస ఉత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. తొలుత గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు అమ్మవారి కి ప్రత్యేక పూజలు చేసారు. అనంతరం ఉత్సవాలను ప్రారంభించారు. డీజేలు, తీన్మార్ డబ్బులు, కోలాట బృందాలతో అమ్మవారి ఆలయ ప్రాంగణం పండుగ శోభ సంతరించుకుంది. భక్తులు ఆలయ ప్రాంగణంలోని అమ్మవారికి పూజలు నిర్వహించి పొంగళ్ళు సమర్పించారు. ఉత్సవాలలో భాగంగా భక్తులు పలు ప్రాంతాల్లో గ్రామోత్సవం కోసం ఏర్పాటు చేసిన ఉత్సవ ప్రభలను ఎమ్మెల్యే వెంకట్రావు సందర్శించి కొబ్బరికాయ కొట్టి ప్రారం భించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శాసనసభ్యునిగా ఎన్నికైన తర్వాత మొదటిసారి ఈ ఉత్సవాలను ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. అమ్మ వారి చల్లని ఆశీస్సులతో... ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహకారంతో గన్నవరం నియోజకవర్గాన్ని బెస్ట్ నియోజక వర్గంగా పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కంభంపాటి బాల నరేష్, రంగ బాబు, జాస్తి శ్రీధర్, జాస్తి వేంకటేశ్వర రావు, రంగ బాబు, సుధీర్, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ఒక్కసారిగా పెరిగిన పూలు, పండ్ల ధరలు





**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** శ్రావణ శుక్రవారం వరలక్ష్మీ వ్రతాన్ని పురస్కరించుకుని పూజకు సంబంధించిన పూలు, పండ్ల రేట్లు వ్యాపారస్తులు ఒక్కసారిగా పెంచేశారు. ప్రజల భక్తిని అవసరాలను సొమ్ము చేసుకునేందుకు వ్యాపారస్తులు శ్రావణ మాసంలో వరుస శుభకార్యాలు, వరలక్ష్మీ వ్రతం కారణంగా మల్లెపూలు మూర 30 రూ॥ అమ్ముతుండగా, వరలక్ష్మీ వ్రతం పేరుతో 80 రూ॥ నుండి 100 రూ॥ వరకు పెంచేశారు. వాతావరణ మార్పులతో పూల దిగుబడి తగ్గడం కూడా ఒక కారణం కాగా, మల్లెలు కెజి 300 రూ॥ ఉండగా ఇప్పుడు 1200 రూ॥, చామంతి, కనకంబరం కెజి 150 రూ॥ నుండి 300రూ॥ వరకు పెరగ్గా, లిల్లి, జాజులు 100 రూ॥ నుండి 400 రూ॥లకు పెరగడంతో పాటు అరటి పండ్లు డజను 50 రూ॥ నుండి 100 రూ॥లకు రెక్కలు వచ్చాయి.

గతంలో ఎన్నడూ పూలు, పండ్లు ఈ విధమైన రేట్లు అమ్మకపోవడంతో వరలక్ష్మీ వ్రతాన్ని దృష్టిలో పెట్టుకుని కొనలేకపోయినా కొనడం తప్పక ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు.

# వరలక్ష్మి దేవిగా బెజవాడ కనకదుర్గమ్మ



**విజయవాడ, మేజర్ న్యూస్ :**వరలక్ష్మీ వ్రతం సందర్భంగా ఇంద్రకీలాద్రి పై కనకదుర్గ అమ్మవారు వరలక్ష్మి దేవిగా భక్తులకు దర్శనమిస్తున్నారు. ఉదయం నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుంటున్నారు.

కుంకుమ పూజల్లో పాల్గొని మొక్కులు చెల్లించుకుంటున్నారు. మరోవైపు తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో వరలక్ష్మి వ్రతం వేడుకగా ప్రారంభమైంది. భక్తులు పెద్ద సంఖ్యలో ఇందులో పాల్గొన్నారు.

### దుర్గమ్మను దర్శించుకున్న హై కోర్టు న్యాయమూర్తి జస్టిస్ వి.గోపాలకృష్ణారావు

ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో శుక్రవారం రాష్ట్ర హై కోర్టు న్యాయమూర్తి జస్టిస్ వి.గోపాలకృష్ణారావు కుటుంబసభ్యులతో కలిసి అమ్మవారి ఆలయమునకు విచ్చేశారు. ఆలయ ఈవో కె ఎస్ రామ రావు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారి దర్శనం కల్పించారు. అమ్మవారి దర్శనానంతరం వీరికి వేదపండితులు వేద ఆశీర్వచనము చేయగా ఆలయ ఈవో అమ్మవారి ప్రసాదాలు, శేషవస్త్రం, చిత్రపటం అందచేశారు.

# పేదల ఆకలి తీర్చడానికి అన్న క్యాంటీన్లు తోడ్పాటు





(మొదటిపేజీ తరువాయి)

తదుపరి మంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ గతంలో 2014-19 లో తెలుగుదేశం ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా అన్న క్యాంటీన్లు ప్రారంభించి పేదవారికి ఐదు రూపాయలకే మూడు పూటల ఆహారం అందించి ఆదుకుందన్నారు. గత జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అన్న క్యాంటీన్ లను రద్దు చేసి కొన్నింటిలో సచివాలయాలు పెట్టినా మరికొన్నింటిని అలాగే వదిలేయడంతో అసాంఘిక కార్యకలాపాలు జరిగే పరిస్థితి నెలకొందన్నారు. మళ్లీ మా ప్రభుత్వం అధికారంలోకి రాగానే అన్న క్యాంటీన్లను పునః ప్రారంభించుకోవడం చాలా ఆనందం గా ఉందన్నారు. గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వారి సతీమణి నారా భువనేశ్వరి తో కలిసి గుడివాడలో అన్న క్యాంటీన్ ను పునః ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని రాష్ట్రవ్యాప్తంగా 100 అన్న క్యాంటీన్లు ప్రారంభించాలని సంకల్పించామన్నారు. ఇందులో భాగంగానే ఈ శుక్రవారం అన్ని ప్రాంతాల్లో అన్న క్యాంటీన్లను పునః ప్రారంభిస్తున్నామన్నారు. మచిలీపట్నంలోని అన్న క్యాంటీన్ గతంలో వందల మందికి ప్రతిరోజు ఆహారం అందించడం జరిగిందన్నారు. తమిళనాడులో అమ్మ క్యాంటీన్లు జయలలిత పేరుమీద నడిచాయని తర్వాత వచ్చిన స్టాలిన్ పేద వాళ్లకు సంబంధించినది కనుక ఆ పేరు మార్చకుండా క్యాంటీన్లను కొనసాగించారన్నారు. రాజకీయాలకు అతీతంగా పేదలకు మంచి జరిగే కార్యక్రమాలు ఎవరు చేపట్టిన దాన్ని రద్దు చేయక కొనసాగించడం సాగించాలన్నారు. లేకుంటే చరిత్ర హీనులుగా మిగిలిపోతారన్నారు. రాష్ట్రంలో మొత్తం 200 అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేయబోతున్నామన్నారు. జిల్లాలోని 7 మంది ఎమ్మెల్యేలు ఎంపీతో కలిసి 50 లక్షల రూపాయలను అన్న క్యాంటీన్ నిర్వహణ కోసం విరాళంగా అందజేస్తున్నామన్నారు. అదేవిధంగా మచిలీపట్నం నగరానికి చెందిన డాక్టర్ బృందావనం ధన్వంతరి ఆచారి ముందుకు వచ్చి ప్రతి సంవత్సరం ఆగస్టు 15వ తేదీన ఒక లక్ష రూపాయలు ఇస్తామని ప్రకటిస్తూ లక్ష రూపాయల చెక్కును అందజేశారన్నారు. అలాగే మాదివాడ రాము తన కుమారుడు ఆశ్రీత్ మొదటి నెల జీతం లక్ష రూపాయలు చెక్కును అందజేశారని వారిని ఈ సందర్భంగా అభినందిస్తున్నానన్నారు. దాతలు ఎవరైనా సరే స్వచ్ఛందంగా ముందుకు వచ్చి విరాళాలు అందించాలన్నారు.

ఆనాడు అన్న నందమూరి తారక రామారావు తిరుమల లో అన్నదాన ట్రస్టు ఏర్పాటు చేసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి వేలాదిమందికి భోజనం కల్పించడం జరిగిందన్నారు. దాతలు ఇచ్చిన విరాళాల పై వచ్చే వడ్డీతోనే నేడు అన్నదాన కార్యక్రమం నడుస్తోందన్నారు. అలాగే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చొరవతో అన్నవరం, సింహాచలం, విజయవాడలో కూడా అన్నదాన ట్రస్టులు నడుస్తున్నాయన్నారు. నగరంలో కొల్లు ఫౌండేషన్ ద్వారా అన్న క్యాంటీన్ నడిపామన్నారు పేదలకు స్వచ్ఛమైన రుచికరమైన భోజనం అందిస్తున్నందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కి ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, మాజీ మున్సిపల్ చైర్మన్ బాబా ప్రసాద్, స్థానిక నాయకులు బండి రామకృష్ణ, డాక్టర్ బృందావనం ధన్వంతరిఆచారి, మాదివాడ రాము, హరే కృష్ణ ఫౌండేషన్ ట్రస్ట్ అక్షయపాత్ర సమన్వయకర్త ఆషి బాబు, తదితర అధికారులు, అనధికారులు పాల్గొన్నారు.

## పేదల ఆకలి తీర్చేందుకే..

### అన్నా క్యాంటీన్‌లు పునః ప్రారంభం

(మొదటిపేజీ తరువాయి)



చేస్తున్నామని మచిలీపట్నం పార్లమెంటు సభ్యులు వల్లభనేని బాలశౌరి, నియోజకవర్గ ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ అన్నారు. ఈ మేరకు బస్టాండ్ సెంటర్ వద్ద గల అన్న క్యాంటీన్ ను పునః ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపి బాలశౌరి మాట్లాడుతూ పెడన నియోజకవర్గన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని బాల సౌరి పేర్కొన్నారు. పట్టణంలో మంచినీటి సమస్య డ్రైనేజీ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని బాలశౌరి పేర్కొన్నారు.నియోజకవర్గంలోని రహదారుల అభివృద్ధికి, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక నిధులను కాగిత కృష్ణప్రసాద్ తో కలిసి తీసుకొస్తామని అన్నారు. అనంతరం కాగిత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రాన్ని అన్ని విధాలుగా దోపిడీ చేసిన వైసిపి నేతలు రాష్ట్రాన్ని దివాలా తీసేలా చేశారు. రాష్ట్ర ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజా సంక్షేమం పాలన ధ్యేయంగా పని చేస్తామని తెలిపారు. అన్న క్యాంటీన్ కి సాధ్యమైనంత ఎక్కువ మంది విరాళాలు అందజేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రగతి చాటిన జడ్పీ గర్ల్స్ హైస్కూల్ బాలికలు

**నూజివీడు, మేజర్ న్యూస్:** పట్టణంలోని జడ్పీ గర్ల్స్ హైస్కూల్ విద్యార్థిని చాత్రాతి నిఖిల వక్తృత్వ పోటీలలో జిల్లా స్థాయిలో ద్వితీయ బహుమతి, ఎన్ కవిత కు వ్యాసరచనలో ప్రథమ బహుమతి గెలుచుకున్నట్లు పాఠశాల ఇన్ ఛార్జ్ హెచ్‌ఎం వీణారాణి తెలిపారు. పాఠశాలలో హెచ్‌ఎం వీణారాణి శుక్రవారం మాట్లాడుతూ ఏలూరులో జిల్లా కలెక్టర్ వేట్రిసెల్వి చేతుల మీదుగా నిఖిల, వ్యాసరచన పోటీలో ఎన్ కవిత కు ప్రథమ కు బహుమతి, ప్రశంసా పత్రాన్ని అందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు నిఖిల, కవితలకు అభినందనలు తెలిపారు.

# పేదలకు ప్రభుత్వ భూములు పంపిణీ చేయాలి

**నూజివీడు, మేజర్ న్యూస్:** పేదలకు భూములు అందించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ అనుబంధ నూజివీడు, ముసునూరు మండలాల వ్యవసాయ కూలీల యూనియన్లు డిమాండ్ చేశాయి. ఈ మేరకు నూజివీడు సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఆర్డిఓ వై భవాని శంకరికి శుక్రవారం వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా నూజివీడు, ముసునూరు మండల కన్వీనర్లు బి రంగా, బుడుపుల జయశ్రీ లు మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 77 ఏళ్లు పూర్తయిన పేదలు ఇప్పటికీ నిరుపేదలగానే మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం అందించిన కొద్దిపాటి భూములు సైతం సెజ్‌ల పేరుతో లాగేసుకుంటున్నారని వాపోయారు. సమాజంలో పనులు లేక, సాగు చేసుకునేందుకు భూములు లేక జీవనం గడిచే మార్గం లేక ఎన్నో పేద కుటుంబాలు ఆకలితో అల్లాడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి పేదలకు భూములను పంచిపెట్టడం ద్వారా సాగు చేసుకుని పట్టెడన్నం తినే పరిస్థితి నిరుపేదలకు కల్పించాలని కోరారు. ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు కూడా వినతి పత్రం అందిస్తున్నట్లు తెలిపారు.

**ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ డిమాండ్స్....**

1. భూమిలేని పేదలకు ఒక కుటుంబానికి 5 ఎకరాలు చొప్పున పంచి సాగు యోగ్యముగా అభివృద్ధి చేసి నీటి సౌకర్యం కల్పించాలి. 2. భూ సేకరణలో నిర్వాసితులైన రైతులు కూలీలు సేతిరుత్తుల వారందరికీ నష్టపరిహారాలతో పాటు ప్రతి కుటుంబానికి 5 ఎకరాల భూమి పక్క గృహాలు ఇవ్వాలి. 3. అటవీ హక్కుల చట్టాన్ని అమలు చేసి ఆదివాసులకు అడవులపై ఫలసాయపు



హక్కులను పోడు భూముల వ్యవసాయ హక్కులను కలుగ చేయాలి. 4. భూ పరిమితి చట్టం ద్వారా మిగులు భూములు, దేవదాయ, ఎనాం భూములు, భూమిలేని వారికి పంచాలి. 5. అనర్హుల చేతుల్లో ఉన్న భూములు స్వాధీనం చేసుకొని భూమిలేని పేదలకు పంచాలి. 6. పేదలు సాగు చేసుకుంటున్న ప్రభుత్వ భూములకు వెంటనే పట్టాలు ఇవ్వాలి. 7. సామాజిక అటవీ భూములు దళిత ఆదివాసులకు పంపించాలి. 8. ఉపాధి హామీ పథకం ద్వారా అన్ని రకాల పోరంబోకు, ఉమ్మడి భూములలో ఫలసాయం ఇచ్చే చెట్లు నాటించి నాలుగు సంవత్సరాలు పాటు ఉపాధి హామీ నిధులతో నిర్వహణ ఖర్చులు చెల్లించాలి. 9. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కూలీలకు చెట్టు పట్టాలనిచ్చి ఫలసాయపు హక్కులు కలిగించాలి. ఈ కార్యక్రమంలో బుడుపుల, వి లక్ష్మీ బి.రవి, చట్టుమాల అన్నమ్మ, కేశవ, వి కుమారి, కే రమ్య లు పాల్గొన్నారు.



## రహదారుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత

### కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** రహదారుల భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా రహదారుల భద్రత కమిటీ సమావేశం జరిగింది. గత సమావేశంలోని చర్చించిన సమస్యలకు తీసుకున్న చర్య నివేదికపై కలెక్టర్ సమీక్షించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జాతీయ రహదారులు 216, 65, 16, 165 లతో పాటు జిల్లాకు సంబంధించిన ఇతర రహదారులపై 61 ప్రమాదకర ప్రదేశాలను (బ్లాక్ స్పాట్స్) కమిటీ ఉమ్మడి పరిశీలన చేసి గుర్తించినట్లు కమిటీ సభ్యులు కలెక్టర్కు వివరించారు. వాటిలో 47 బ్లాక్ స్పాట్స్ కు అంచనాలు తయారు చేసినట్లు తెలిపారు. 2024వ సంవత్సరంలో జూలై వరకు అనేక చోట్ల రోడ్డు ప్రమాదాలతో 187 మంది మరణించారని, వారిలో అత్యధికంగా 106 మరణాలు వివిధ జాతీయ రహదారులపై సంభవించినట్లు వివరించారు. ప్రధానంగా ద్విచక్ర వాహనాలు, కార్లు, లారీల వలన ప్రమాదాలు జరుగుతున్నట్లు అధికారులు తెలిపారు. నిబంధనలను అతిక్రమించిన వాహనదారులపై రవాణా శాఖ 1,014, పోలీసు శాఖ 50,964 కేసులను నమోదు చేయగా, 140 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులను నమోదు చేసి రూ.8,65,500 జరిమానా విధించినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మిగిలిన బ్లాక్ స్పాట్స్ కు సంబంధించి అంచనాలను రూపొందించాలని, త్వరితగతిన పనులను పూర్తి చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణపై యువతకు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, సీట్ బెల్ట్, శిరస్త్రాణం (హెల్మెట్) ధరించడంపై ప్రయోజనాలు, మద్యపానం సేవించి వాహనాలు నడపటంపై దుష్ప్రభావాలను వివరించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా రవాణా శాఖ అధికారి పురేంద్ర, ఏఎస్పి ప్రసాద్, ఏపీఎస్ఆర్టీసీ ప్రజా రవాణా అధికారిణి వాణిశ్రీ, మచిలీపట్నం నగరపాలక సంస్థ కమిషనర్ బాపిరాజు, ఆర్ అండ్ బి ఈఈ శ్రీనివాసరావు ఇతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజల ఆకలి తీర్చటమే ప్రభుత్వం ప్రధమ కర్తవ్యం

## అన్నా క్యాంటీన్‌ను ప్రారంభించిన ఎంపీ శివనాథ్





**నందిగామ, ఆగస్టు 16, మేజర్ న్యూస్ :** పట్టణంలోని రైతు బజార్‌లో అన్న క్యాంటీన్ ను ఎంపీ కేశినేని శివనాథ్ చిన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆకలి తీర్చటమే ప్రభుత్వం ప్రధమ కర్తవ్యం. జగన్ సర్కార్ ఆ కర్తవ్యాన్ని మర్చిపోయింది. పేద ప్రజలకు కడుపునిండా పట్టేడన్నం పెట్టలేకపోయిన దుర్మార్గుడు జగన్ రెడ్డి తన కక్షపూరిత ఆలోచనలతో పేద ప్రజలకు అన్న క్యాంటీన్లు లేకుండా చేసిన నీచుడు జగన్ రెడ్డి పేద ప్రజలకు మళ్లీ అన్నా క్యాంటీన్లు అందుబాటులోకి తీసుకువచ్చినందుకు సీఎం చంద్రబాబు నాయుడికి కృతజ్ఞతలు తెలిపారు.ప్రతిపక్షంలో ఉన్నపుడు కూడా తంగిరాల సౌమ్య పేదలకి అన్నం పెట్టాలనే సదుద్దేశంతో గొప్ప సంకల్పంతో దాతల సహాయ సహకారాలతో అన్నా క్యాంటీన్ ప్రారంభిస్తే అడ్డుకున్నారు మొండితోక సోదరులు. కోర్టుకు వెళ్లి మరీ అనుమతులు తెచ్చుకుని అన్నా క్యాంటీన్ దాదాపు 600 రోజులు నడిపారు నాడు అన్నా క్యాంటీన్ కి సహకరించిన ప్రతి ఒక్కరికీ పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు.పేదవాళ్లకు అందుబాటులో ఉండేటట్టు కేవలం ఐదు రూపాయలకే రుచికరమైన వేడి వేడి అన్నం తిన్న ప్రతి పేదవాడు సంతోషంగా ఉంటాడు.విజయవాడ పార్లమెంటు పరిధి లో ఉన్నటువంటి అన్నా క్యాంటీన్ ను ప్రభుత్వం మీద అధిక భారం పడకుండా గత ప్రతిపక్ష హయాంలో ఏ విధంగా అయితే దాతల సహకారంతో అన్నా క్యాంటీన్ ను నడిపారు.గత ప్రభుత్వ హయాంలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం ద్వారా జరిగిన అవినీతిని త్వరలోనే విచారణ చేసి చట్ట ప్రకారం అందరికీ శిక్ష పడేలా చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంత హోదాలో ఉన్న, అధికారులు, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నా క్యాంటీన్ భోజన కార్యక్రమాన్ని ప్రారంభించిన మాజీ మంత్రి ఉమ





**నందిగామ, ఆగస్టు 16, మేజర్ న్యూస్ :** అన్న క్యాంటీన్లో మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ప్రారంభించారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నేతలతో కలిసి భోజనాన్ని వడ్డించిన మాజీ మంత్రి ఉమ అనంతరం పేదలతో కలిసి అన్న క్యాంటీన్లో భోజనం చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ పేద, మధ్య తరగతి ప్రజల ఆకలి తీర్చేందుకు చంద్రబాబు గుడివాడలో అన్నా క్యాంటీన్లను పునః ప్రారంభించారు. పేదవాడికి పట్టెడన్నం పెట్టాలన్న అన్న ఎన్టీఆర్ సంకల్పంతో చంద్రబాబు గత ప్రభుత్వ హయాంలో అన్నా క్యాంటీన్లను ఏర్పాటు చేశారు.గత తేదేపా ప్రభుత్వ హయాంలో 153 అన్నక్యాంటీన్లు రాష్ట్రవ్యాప్తంగా 4 కోట్ల 53 లక్షల మంది ఆకలి తీరుస్తున్నారు. నాడు గాంధీ సెంటర్లో అన్నం పెడుతుంటే మొండితోక సోదరులు అడ్డుకోవటానికి ఎన్నో కుట్రలు పన్నారు.అన్నదానం చేయడానికి హైకోర్టుకు వెళ్లి ఆదేశాలు తెచ్చుకోవలసిన పరిస్థితి కల్పించారు.బయట వంద రూపాయలకు దొరికే భోజనం కేవలం ఐదు రూపాయలకే అందించడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.అల్పాహారం మధ్యాహ్నం భోజనం రాత్రి డిన్నర్ సహా ఐదు రూపాయలకే అందిస్తూ లక్షలాదిమంది కడుపులు నింపే కార్యక్రమం కూటమి ప్రభుత్వం చేపట్టింది అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలో అన్న కుటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సామాన్యుడు ఆకలి తీర్చే అన్న క్యాంటీన్..





**జగ్గయ్యపేట ఆగష్టు16 మేజర్ న్యూస్ :** పట్టణంలో కమల హాలు సెంటర్‌లో స్థానిక ఎన్డీఏ కూటమి నాయకులు, అధికారులతో కలిసి శాసన సభ్యులు శ్రీరాం రాజగోపాల్, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర,నెట్టెం శ్రీరఘురామ్‌లతో కలిసి రిబ్బన్ కట్ చేసి అన్న క్యాంటీన్ ను ప్రారంభించడం జరిగింది. అనంతరం అన్న క్యాంటీన్ లో వారి చేతులు మీదుగా అక్కడకు విచ్చేసిన అతిథులందరికీ టిఫిన్ వడ్డించి, వారితో కలిసి టిఫిన్ చేయడం జరిగింది. పేదల ఆకలిని తీర్చే అన్న క్యాంటీన్‌లను తిరిగి ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. రూ.5కే భోజనంతో కూలీలు, కార్మికులు, పేదలకు లబ్ధి చేకూరుతుందన్నారు. ఎన్నికల సమయంలో చంద్రబాబు నాయుడు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్నారని చెప్పారు అందులో భాగంగానే అన్నా క్యాంటీన్లను ప్రారంబించారని తెలిపారు. పేదలకు అన్నం పెట్టి కడుపు నింపే మంచి కార్యక్రమాన్ని వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేదలపై కక్ష సాధింపుతో రద్దు చేశారని అన్నారు. పేదలకు కేవలం రూ. 5 కే ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనం రాత్రి భోజనం ఇస్తామని చెప్పారు పేదలు ఇంట్లో భోజనం వండుకోలేని వారికి ఈ అన్న క్యాంటీన్లో చాలా ఉపయోగకరంగా ఉంటాయన్నారు. అక్షయపాత్ర సంస్థ వారు కేవలం సర్వీస్ ఛార్జీలు తీసుకుని ఉచితంగా భోజనం పెడుతున్నారని చెప్పారు. ఒక్కొక్క అన్న క్యాంటీన్ ద్వారా రోజుకు ఎంతోమంది ఆకలి తీర్చుతుందన్నారు. కేవలం సంక్షేమ పథకాలను ప్రచారం చేసుకుని రాజకీయ లబ్ధి పొందుదామని చూసిన జగన్మోహన్ రెడ్డికి ప్రజలు సరైన బుద్ధి చెప్పారు అని రఘురామ్, తాతయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, అధికారులు, అన్న క్యాంటీన్ నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

## అన్నా క్యాంటీన్ నిర్వహణకు రావూరి వితరణ



**కృత్తివెన్ను ఆగస్టు 16 మేజర్ న్యూస్ :** ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్లకు పలువురు నాయకులు ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నారు. శుక్రవారం పెడన టౌన్‌లో పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్, మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి అన్నా క్యాంటీన్‌ను ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా అన్నా క్యాంటీన్ నిర్వహణ నిమిత్తం కృత్తివెన్ను మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన రావూరి తాతాజీ పదివేల రూపాయలు విరాళంగా పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలసౌరి చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ కొనకళ్ళ నారాయణ, కృత్తివెన్ను మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఒడుగు తులసి రావు,మాజీ డిసి అధ్యక్షులు నెక్కంటి విజయ భాస్కరరావు, యాదంరెడ్డి ఏడుకొండలు లక్ష్మీపురం గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పులగం నాగభూషణం (చిన్నబ్బులు) లక్ష్మీపురం గ్రామ జనసేన పార్టీ అధ్యక్షులు పులగం శ్రీను, శీతాల తాతాజీ, కొప్పినేని ఆదిశేషు తదితరులు పాల్గొనడం జరిగింది.

## అన్నా క్యాంటీన్ నిర్వహణకు డాక్టర్ బి.ధన్వంతరి ఆచార్య రూ.లక్ష విరాళం



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ వల్లబనేని బాలసౌరి లు మచిలీపట్నంలో శుక్రవారం ప్రారంభించిన అన్నా క్యాంటీన్ నిర్వహణకు గాను ప్రముఖ వైద్యులు డాక్టర్ బి. ధన్వంతరి ఆచార్య లక్ష రూపాయలు విరాళం ఇచ్చారు. ప్రతి సంవత్సరం మచిలీపట్నంలో అన్నా క్యాంటీన్ నిర్వహణకు లక్ష రూపాయలు విరాళం ఇస్తానన్న వైద్యులు డాక్టర్ బి ధన్వంతరి ఆచార్యను మంత్రి కొల్లు రవీంద్ర అభినందించి, సత్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ బి ధన్వంతరి ఆచార్య మాట్లాడుతూ పేదల ఆకలి తీర్చేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం, పవన్ కళ్యాణ్ లు పేద ప్రజల కోసం రాష్ట్రవ్యాప్తంగా అన్నా క్యాంటీన్లు మరలా ప్రారంభించడం చూస్తుంటే కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో పేద ప్రజల కోసం ఏ విధంగా పనిచేస్తుందో ప్రజలు గ్రహించాలి అన్నారు. గత పాలకులు స్వార్థం కోసం అన్నా క్యాంటీన్లను మూసివేసి పేద ప్రజల పొట్ట కొట్టారు అన్నారు. మచిలీపట్నంలో మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ వల్లభనేని బాలసౌరి లు ప్రతినిత్యం పేద ప్రజల కోసం ఆలోచించే వ్యక్తులు అన్నారు. మచిలీపట్నంలో మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ వల్లభనేని బాలశౌరి లు ప్రారంభించిన అన్నా క్యాంటీన్‌కు ప్రతి సంవత్సరం లక్ష రూపాయలు క్రమం తప్పకుండా మంత్రి కొల్లు రవీంద్ర చేతుల మీదగా అందజేయడం జరుగుతుంది అన్నారు. మచిలీపట్నం అభివృద్ధికి కృషి చేస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ వల్లభనేని బాలశౌరిలకు ప్రజలు కూడా తమ సహాయ సహకారాలు అందజేయాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ బ్రాహ్మణ సాధికార సమితి కృష్ణా జిల్లా కన్వీనర్, పి. వి. ఫణి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

17వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999